# 16

## ఆత్మ నివసించు గృహము ...

# గృహములో సమాధానము

## (గలతీయులకు 5:22, 23)

పరిశుద్ధాత్మ ఫలము యొక్క మూడవ లక్షణము సమాధానము. మధ్యధరా దేశాలలో, మరియు ఉత్తర ఐరోపాలలో ఆఫ్రికాలలో జాతిపరమైన చట్టపరమైన యుద్ధాలు, పోరాటాలు, వియట్నాంలో మరియు కొరియాలో జరిగిన యుద్ధాలు, మరియు ప్రపంచ యుద్ధాలు పోరాటాల వాస్తవికతను బట్టి సమాధానము యొక్క అవసరాన్ని అర్థము చేసుకొనగలిగాము. వాస్తవానికి మానవ చరిత్ర సమాధాన పూరితమైన సంవత్సరములకంటే కూడ యుద్ధపూరితమైన సంవత్సరములోనే ఎక్కువగా కలిగియుంది. ప్రపంచములో మన చుట్టూ జరుగుతున్న "యుద్ధాలను గూర్చి మరియు పోరాటాలను గూర్చి" (మత్తయి 24:6) వినుటయే మానవ జాతికి సాధారణ స్థితి. మనము సమాధానము కొరకు ప్రార్థించుదాము మరియు నిరీక్షించుదాము.

మనచుట్టూ ఎల్లప్పుడు సమాధాన పూరితముగా ఉండడం లేదు అనేది మన వ్యక్తిగత జీవితము యొక్క అర్థము. రాజకీయ విరోధాలు – మాటలు మరియు తలంపుల యుద్ధాలు. అనేవి నిరంతరముగా అంతర్జాతీయంగా మరియు స్థానికముగా కూడ నిరంతరము జరుగుచునేయున్నవి. మనము పనిచేసే చోట కూడ పోరాటాలను అనుభవించుచున్నాము. ఏదో ఒక విషయముపై సమాజము విడిపోయి ఉండవచ్చు, చివరికి స్వగృములో కూడ విరోధమనేది వ్యాపించియుంటుంది.

మనం ఎన్నో పోరాటములను చవి చూస్తున్నాం గనుక "మనం సమాధానమును ఎలా కలిగియుండగలం?" అని ఆశ్చర్యపడవచ్చు. *సమాధానమనేది దేవుని* యొక్క శక్తినుండి ఉద్భవించునది. విజయవంతమైన గృహాలను కలిగియుండుట ఎట్లు అనే దానిపై మనము ప్రత్యేకముగా ఆసక్తి కలిగియున్నాము కాబట్టి మన దేవుడే మన గృహములో సమాధానానికి మూలమని గ్రహించవలసిన వారమైయున్నాము.

సమాధానమనేది నూతన నిబంధన అంతట వ్యాపించిన విషయము:

- "మన తండ్రియైన దేవునినుండియు, ప్రభువైన యేసు క్రీస్తునుండియు, కృపా సమాధానములు మీకు కలుగు గాక" (రోమీయులకు 1:7)[1] అని అపొస్తలులు తమ శ్రోతలకు చదువరులకు దేవుడు సమాధానమును యిచ్చును అని ప్రార్థించినప్పుడు లేక శుభవచనమును తెలిపినప్పుడు దేవుడు సమాధానమును అనుగ్రహించువాడని గ్రహించాలి.
- దేవుడు "సమాధాన కర్తయగు దేవుడు" (రోమీయులకు 15:33; ఫిలిప్పీయులకు 4:9; 1 థెస్సలొనీకయులకు 5:23; హెబ్రీయులకు 13:20; 2 థెస్సలొనీకయులకు

3:16 చూడు).

- యేసు క్రీస్తు వచ్చినప్పుడు, సమాధానపు సందేశమును చాటి చెప్పెను (లూకా 2:14).
- యేసు సమాధానమును ఇచ్చును (యోహాను 14:27; 16:33).
- యేసు మన సమాధానము (ఎఫెసీయులకు 2:14).
- సమాధానమనేది పరిశుద్ధాత్ముడు క్రైస్తవుని జీవితములో కలుగుజేయు వాటిలో భాగము (గలతీయులకు 5:22).

బైబిల్‌లోని వాస్తవాల ఈ క్రమము సమాధానమును గూర్చి ఏదైనా వాస్తవాన్ని బోధించినట్టయితే, అది సమాధానమనేది దేవుని యొద్దనుండి వచ్చినదన్న విషయమే. "యేసు క్రీస్తు నుండి సమాధానము వచ్చును"; "పరిశుద్ధాత్ముని నుండి సమాధానము వచ్చును"; "రక్షింపబడుట ద్వారా సమాధానము వచ్చును" అని అనేక విధాలుగా మనము వ్యక్త పరచియుండవచ్చు. అయినప్పటికి మనము మన శక్తి ద్వారా మన జ్ఞానము ద్వారా సమాధానము పొందలేము అనేది సత్యము. ఎక్కడైనను ఏకాలమందైనను – మన ప్రపంచములో, మన జీవితాలలో మరియు *మన గృహములో దేవుడు ఒక్కడే నిజమైన సమాధానమునకు ఆధారము.*

అయితే దేవుడు ఎలా ఒక గృహానికి సమాధానమును యిస్తాడు? అనే ప్రశ్న తలెత్తును. మూడు విధానాలలో దేవుడు సమాధానమును అందించుచున్నాడు.

## దేవునికి మరియు మనుష్యునికి మధ్య సమాధానము[2]

*మొదట, దేవుడు మనుష్యులకు మరియు తనకు మధ్య సమాధానమును ఇచ్చుచున్నాడు.* రోమీయులకు 5:1 ఇలా చెప్పుచున్నది, "కాబట్టి విశ్వాసమూలమున మనము నీతి మంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమాధానము కలిగియుందము." మనకు మనముగా దేవుని యొద్దనుండి దూరమైనామని ఈ వచనం తెలుపుచున్నది. మనము పాపముచేసి, దేవుని శత్రులమైతిమి; ఆయన ఉగ్రతకులోనైతిమి. ఏదిఏమైప్పటికి క్రీస్తు బలియాగము ద్వారా మరియు మనము క్రీస్తుకు ప్రతిస్పందించుట ద్వారా ఆయన మనకు మరియు తనకు మధ్య సమాధానమును అందించెను. మనము విశ్వాసముతోను మరియు విధేయతతోను ఆయనకు స్పందించినప్పుడు మనము దేవుని ఉగ్రత క్రింద నుండిన వారము కాము కానీ ఆయనతో సమాధానము కలిగియుందుము.

దేవునితో సమాధానముగా నుండుట ఎట్లు ఒక గృహముపై ప్రభావమును చూపగలదు? మనము సంతోషమైన గృహాలను కలిగియుండాలంటే, మొదట మనము క్రైస్తవులముకావలెను – మరియు క్రైస్తవులముగా వ్యవహరించవలెను అప్పుడు ఇతరులతో మనము సమాధానపడుదుము. 1 యోహాను 1:7లో "ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము, అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును" అని చదువుతున్నాం. క్రైస్తవులకొరకైన ఈ వాక్యభాగము మనము ఒక పని చేయాలని ఆశించుచున్నది. అప్పుడు రెండు ఫలితములను పొందుదుము. పని ఏమిటంటే, వెలుగులో

నడుచుట, లేదా దేవుని సంకల్పమును చేయుటకు దీనిలో మన శక్తి మేరకు ప్రయత్నించుట. అయితే ఫలితముగా వచ్చు దానిలో మొదటిది, క్షమాపణ. యేసు క్రీస్తు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును. రెండవ ఫలితం, ఒకరితోనొకరు సహవాసము. మనకు గొప్పగా అవసరమైనదేమనగా, దేవునితో సరియైన సంబంధమును కలిగియుండుట. అనగా మనము పాపములనుండి శుభ్రముగా కడుగబడినప్పుడు మనము దేవునితో మంచి సంబంధాన్ని కలిగియుందము. అలాగే, మనుష్యునితో కూడ మంచి సంబంధాన్ని కలిగియుందము. మనము మన కుటుంబాలలో ఒకరితో నొకరము అదే విధముగా మన ఇతర సంబంధికులతో కూడ సహవాసమును కలిగియుందుము.

## మనుష్యునిలో సమాధానము

దేవుడు ప్రతి మనుష్యునిలో సమాధానాన్ని ఉంచును. *దేవుడు తనకు మరియు మనుష్యునికి మధ్య సమాధానమును అనుగ్రహించునని చెప్పియుండవచ్చు.* మనమందరము మనలో మనము ఒక విధమైన పోరాటమును కలిగియున్నాము. మనలో ఒక భాగము ఒకటి కావాలను కుంటే, మరొక భాగము మరొకటి కావాలని కోరుకుంటుంది. ఈ విధమైన అంతర్యుద్ధం నుండి మరియు అదే విధముగా మనలను రెండుగా విభజించు అంతరంగిక పోరాటములను పరిష్కరించుకొనడానికి దేవుడు మనకు సమాధానమును దయచేయును.

మనము మనలో సమాధానపు వాగ్దానమును కలిగియున్నాము. యేసు తన శిష్యులకు సమాధానమును యిస్తానని వాగ్దానము చేశాడు, "సమాధానమును మీకనుగ్రహించి వెళ్లుచున్నాను; నా సమాధానమునే మీకనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్టుగా నేను మీ కనుగ్రహించుటలేదు; మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి" (యోహాను 14:27; 16:33 కూడ చూడు). పౌలు యిలా వ్రాశాడు,

> దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును (ఫిలిప్పీయులకు 4:6, 7).

ఒక సంతోషమైన గృహానికి మొదట కావలసినది – దేవునితో సమాధానము; వ్యక్తిలో సమాధానమనేది రెండవది. తరచుగా, పోరాటములు విరోధములచే వ్యక్తులు విడిపోయేది గృహములోని వ్యక్తుల మధ్య సంబంధ బాంధవ్యాలవలన వచ్చు సమస్య కాదుకాని, వ్యక్తిగతమమైన సమస్యలు వలన విడిపోవును. ఏవో ఒకటో రెండో గృహాలు మాత్రమే ఆంతరంగిక పోరాటాల వలన వివాదాలవలన, ఆత్మన్యూనతా భావంవలన, తన్నుతాను అసహ్యించుకొనుట వలన, నిరుత్సాహము, లేదా తరచూ విఫలమగుట వలన విడిపోతుంటాయి. అలాంటి వారు తమ కోపాన్ని లేదా దిగ్భ్రాంతిని కుటుంబములోని ఇతరుల పై చూపిస్తారు. అదే విధముగా చాలా చోట్ల ఒక వ్యక్తి తన ఉద్యోగిపై కోపగించుకొని వెళ్ళి తన కుక్కపై తన కోపాన్ని చూపిస్తాడు.

"సమస్త జ్ఞానానికి మించిన దేవుని యొక్క సమాధానము" (KJV) అటువంటి వ్యక్తిగత సమస్యలను పరిష్కరించుకొనడానికి ఎలా సహాయడుతుంది? క్రైస్తవులలో ఉందు

సమాధానము సమస్త సమస్యలను పరిష్కరించునని లేదా మనము ఎప్పుడు నిరుత్సాహముగా – దుఃఖముగా ఉండమని పూచీ యిచ్చుటలేదు ఏది ఏమైనప్పటికి, సమాధానమనేది మనకు లంగరును అందించి మనము మనుగడలో తుఫానులను ఎదుర్కొనుటకు కావలసిన సహాయమును అందించగలదు. మన సమస్యలను బట్టి మన జీవితములోని ఇతరులను బాధపెట్టకుండ అనేకులు ఆశాభంగమునైనను భరించులాగున ఈ సమాధానము మనకు సహాయపడగలదు.

మన అంతరంగ సంఘర్షణలను, పోరాటాలను పరిష్కరించుకొను సమస్త జ్ఞానానికి మించిన “దేవుని యొక్క సమాధానము” మనకెట్ల సహాయపడును? *దేవుడు ప్రతి మనుష్యుని వ్యక్తిగత సమస్యలకు సమాధానాన్ని కలిగియున్నాడు!* ఈ క్రింద కొన్ని ఉదాహరణలు ఇవ్వ బడినాయి.

*దోషం.* ఎందుకు మనము కొన్నిసార్లు కలవరపడి, నిరుత్సాహపడి, నీరసించెదము? తరచూ ఇది పాప దోషం వలన జరుగుతుంది. *దోష సమస్యకు దేవుడు సమాధానమును కలిగియున్నాడు:* అదే క్షమాపణ! ఆయన మనలను నడిపించిన ప్రకారము మనమాయన తట్టు తిరిగితే, ఆయన మనలను క్షమించును. అప్పుడు ఇక మనమెన్నడును దోష భారమును భరించవలసిన అవసరం ఉండదు.

*ప్రేమించబడుటలేదనుకొనుట.* మేము ప్రేమించబడుటలేదు అనేది *కొంత మంది సమస్య. ప్రేమించబడుటలేదనే భావన కలిగియున్నవారికి దేవుడు జవాబును కలిగియున్నాడు.* ఆయన మనలను ప్రేమించుచున్నాడు (యోహాను 3:16)! మనమూహించిన దానికంటే దేవుడు మనలను ఎక్కువగా ప్రేమించుచున్నాడు. మనలను ఎవరు ప్రేమించినను ప్రేమించకపోయినను దేవుడు మనలను ప్రేమించుచున్నాడు!

*తక్కువ వారని అనుకొనుట.* ఇంకొక సాధారణమైన సమస్యయేమనగా, *అర్హత లేదా యోగ్యత లేనివాడననుకొనుట. తక్కువవాడను అను భావనకు దేవుడు ఒక సమాధానమును కలిగియున్నాడు.* వాస్తవానికి, ఆయన రెండు జవాబులను కలిగియున్నాడు. మొదటిగా, మనము ఆయన దృష్టిలో యోగ్యతలేని వారము కామని గుర్తించుకోవాలి. ఆయన తన ఏకైక కుమారుని మనకొరకు సిలువపై చనిపోవడానికి ఇవ్వగలిగినంత విలువకలిగిన వారముగా మనలను ఎంచాడు (రోమీయులకు 5:8). రెండవదిగా, మనమాయన సహాయముతో చేయగలిగినదంతా చేయగలమని ఆయన మనకు చెప్పుచున్నాడు (ఫిలిప్పీయులకు 4:13; ఎఫెసీయులకు 3:20, 21).

*వైఫల్యము.* మనలో కొంతమంది *మరలా మరలా విఫలమగుటవలన పీడింపబడుచుంటారు.* మనము సాధించడానికి ప్రయత్నము చేసిన దానిలో ఆశాభంగము పొందుతుంటాము. మన జీవితములోని ప్రతి చోట మనము పునారవృతమగుచున్న నిరుత్సాహమును చవిచూస్తాము. *జీవితము యొక్క వైఫల్యమునకు దేవుడు జవాబును కలిగియున్నాడు.* ఈ లోకములో వైఫల్యాలన్ని అంతపెద్దవి కావనే నిత్యత్వపు దృష్టిలో కూడిన దూరదృష్టిని అందించుచున్నాడు. ఈ లోకములోని వైఫల్యాలన్ని అంతగా పెద్ద మార్పును తెచ్చేవి కావు. రక్షించబడుట మరియు పరలోకమునకు వెళ్లుట అనేవే నిజముగా మన జీవితములో మార్పు తేగలిగినవి. మనము మన జీవితములో వైఫల్యాలను ఎదుర్కొన్నప్పటికి మనము రక్షణను పొందగలమనే నమ్మకమును కలిగియుండవచ్చు.

క్రైస్తవులముగా, మనలను గూర్చి మనము దుఃఖముగా నుండుట మరియు ఇతరుల జీవితములను కూడ దుఃఖముగా మార్చుటకు శోధించబడుటయనేది క్రీస్తు మనకు సహాయము చేయకపోవుట వలన ఇది జరుగుటలేదు. కాని, క్రీస్తు మనకొరకు అందించిన అవకాశాలను నిర్లక్ష్యము చేయుట వలన జరిగింది. బైబిల్ ఏమి చెప్పుచున్నాదో మనము నిజముగా నమ్మ గలిగినట్టయితే మరియు దానిలోని దాగియున్న విషయమును గ్రహించగలిగినట్టయితే మనము మనలో సమాధానమును అనగా "సమస్త జ్ఞానమునకు మించిన దేవుని యొక్క సమాధానమును అనుభవించగలము."

కాబట్టి మనలో మనం యుద్ధం కలిగియుండ అవసరం లేదు అనేది శుభవార్త. మనము క్రైస్తవులముగా ప్రవర్తించినయెడల ప్రవర్తించిన యెడల, దేవుని వైపు తిరిగి మన గురిని ఆయన వైపు కేంద్రీకరించినట్టయితే మనం సమాధానమును కలిగియుందుము. మన సంఘర్షణనలను ఆయన పరిష్కరించును. మరియు మన కొదువలను తీర్చును. విభజించబడని హృదయములతో మనం దేవునితోనే కాక – మనకు మనముగా కూడ సమాధానమును కలిగియుండగలం. మనలో దాగిన సమాధానము వలన అంత్యంత గొప్పగా లబ్ధిపొందువారెవరనగా, మన కుటుంబము.

## మనుష్యునికి మనుష్యునికి మధ్య సమాధానము

ఇలా ముందుకు వెళ్తే దేవుడు మనుష్యునికి మనుష్యునికి మధ్య సమాధానాన్ని అందించుచున్నాడు. ఈ విధముగా దేవుడు కుటుంబములోని సభ్యుల మధ్య సమాధానమును అందించుచున్నాడు. అయితే ఆయన దానిని ఎలా చేయుచున్నాడు?

### వారి మధ్య గల అవాంతరాలను త్రెంచుట

మొదటిగా, మనష్యులను వేరుచేసిన గోడలను పడగొట్టుట ద్వారా దేవుడు వారి మధ్య సమాధానమును కలిగిస్తున్నాడు. పాత నిబంధన ప్రవక్తలు "తోడేలు గొఱ్ఱెపిల్లలయొద్ద వాసము చేయును" (యెషయా 11:6) – మెస్సీయా రాజ్యము సమాధానపు రాజ్యమని ముందుగానే ప్రవచించబడింది – ఇంకొక మాటలలో చెప్పాలంటే, ఇంతకు ముందు శత్రువులుగా ఉన్నవారందరు, యిక మీదట మిత్రులుగా ఉందురు. యేసు విడిపోయినవారిని ఒక సంఘముగా ఒకచోటకి తెచ్చుట ద్వారా క్రొత్త నిబంధన కాలములో/యుగములో ఈ ప్రవచనము నెరవేర్చబడింది. ఉదాహరణకు, ఆయన యూదులను మరియు అన్యజనులను సమాధానపరిచెను. ఎఫెసీయులకు 2:14 ప్రకారం, "ఆయన ... మీకును మాకును ఉండిన ద్వేషమును అనగా ... మధ్య గోడను" పడగొట్టెను. కాబట్టి సంఘములో, సమస్త ప్రజలు తమ యొక్క పూర్వస్థితి, మరియు సంబంధ భాందవ్యాలతో నిమిత్తం లేకుండ సమాధానమును సహోదరత్వమును కనుగొందురు. అలాగే గృహములో, వేరువేరుగా పెంచబడినప్పటికి, వారు క్రీస్తునందు ఏకమైనందున సమాధానమును అనుభవిస్తారు.

### ప్రజలను శాంతివర్తనులుగా చేయుట

రెండవది, ఒక్కొక్కరిని శాంతివర్తనలుగా చేయుట ద్వారా దేవుడు సమాధానమును ఉత్పన్నము చేయుచున్నాడు. ఎల్లప్పుడు యుద్ధసన్నద్ధులై ఉండుటకు, పోరాటములచే

కొనసాగుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండుటకంటే మానవజాతికి సాధారణమైనదేదియు లేదు. ఏది ఏమైనప్పటికి మన జీవితము క్రీస్తుకు ఇచ్చినట్టయితే మనము ఇతరులతో పోట్లా డాలనే కోరికను కలిగియుండకయుందుము కాని సాధ్యమైనంతవరకు పొరుగువారితో సమాధానముగా ఉండడానికి ఇష్టపడతాము. "సమాధానపరచువారిని" యేసు దీవించెను (మత్తయి 5:9), మరియు పౌలు "శక్యమైతే సమస్త మనుష్యులతో మీ చేతనైనంత మట్టుకు సమాధానముగా ఉండుడి" (రోమీయులకు 12:18) అని చెప్పాడు. తన శిష్యులు దైనందిన జీవితమును కొనసాగిస్తున్నప్పుడు వారితో యేసు అలంకార రూపములో యిలా అన్నారు, "నీ కత్తి ఒరలో తిరిగి పెట్టుము; కత్తి పట్టుకొనువారందరు కత్తిచేతనే నశింతురు" (మత్తయి 26:52) అని అలంకారప్రాయముగా అన్నాడు. అయితే పైనుండివచ్చు జ్ఞానము "మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను, వేషధారణయైనను లేనిదియునై యున్నది" (యాకోబు 3:17) ఫలితముగా, క్రైస్తవులు దేవుని యొక్క శక్తిని బట్టి మరియు క్రైస్తవులు సమాధానకర్తలు; "క్రీస్తు సమాధానము" వారి హృదయాలను పరిపాలించుచున్నాడు (కొలొస్సయులకు 3:15) కాబట్టి క్రైస్తవులు ఒకరితోనొకరు మరియు వారితోటి వారితో కలిసిమెలిసి యుండవలసినవారై యున్నారు.

అదే విధముగా, మన గృహములో కూడ పరిశుద్ధాత్మను కలిగిన వారు జగడమాడువారు కారు కాని సమాధాన పరచువారై యున్నారు. వారు ఒకరితో నొకరు పొట్లాడాలనే ఉద్దేశమును కలిగియున్నవారుకారు కాని వారు ఎల్లప్పుడు కూడ సమస్యలను పరిష్కరించుకొనడానికి మాత్రమే ప్రయత్నిస్తుంటారు. వారు ఎల్లప్పుడు అన్ని విషయాలలో న్యాయముగా మరియు నిజాయితీగా మరియు న్యాయమైన వారుగా ఉంటారు. వారు సమాధానపరచు ప్రజలు. ఫలితముగా,అటువంటి ప్రజలు విస్మరించియున్న చోట గృహమనేది సమాధానముతో నిండియుండును.

**నిర్మాణమును అందించుట**

మూడవదిగా, గృహానికి ఒక ఏర్పాటును మరియు ఆ గృహములోని సభ్యులు అందరు అంగీకరించాలని కోరుతూ దేవుడు గృహములోనికి సమాధానమును తెచ్చుచున్నాడు. అధికారులకు లోబడాలని కోరుట ద్వారా దేవుడు మానవ సమాజంలో సమాధానమును, శాంతిని అందించుచున్నాడు. ఆయన విప్లవాలను ప్రోత్సహించచడుగాని ప్రభుత్వ అధికారులకు లోబడమని క్రైస్తవులకు బోధించుచున్నాడు (రోమీయులకు 13:1-7; 1 పేతురు 2:13-17). కాబట్టి దేవుని ప్రజలముగా, మనము యిష్టపూర్వకంగా ఒక ప్రభుత్వానికి లోబడినట్ట యితే,[3] ఒక క్రమమైన మరియు సమాధాన పూరితమైన సమాజ నిర్మాణానికి మనము మన వంతు కృషిని అందించుచున్నాము.

అదేవిధముగా, గృహములో కూడ క్రైస్తవులు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుటకు నిర్ణయించుకొన్నప్పుడు, సమాధాన పూరితమైన గృహము ఏర్పడటానికి వారు తమ వంతు కృషిని అందించుచున్నారు. గృహమును గూర్చిన దేవుని యొక్క సంకల్పము భర్త భార్యకు శిరస్సుగా ఉంటూ భార్య భర్తయొక్క నాయకత్వానికి లోబడడానికి పిలుపు నిచ్చుచున్నది. పౌలు వ్రాస్తు,

> క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు. సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలుకూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను (ఎఫెసీయులకు 5:23, 24).

అంతేకాక, ఇంకా, "పిల్లలు తమ తల్లిదండ్రులకు విధేయులైయుండవలసిన వారైయున్నారు" అని చెప్పాడు (ఎఫెసీయులకు 6:1-3).

భార్యపై భర్త యొక్క నాయకత్వము లేదా అధికారము నిరంకుశముగా లేదా దురుసుగా ప్రయోగించడానికైనది కాదు. "క్రీస్తు సంఘమును ప్రేమించి దాని కొరకు తనను తాను అప్పగించుకొనినాడు" (ఎఫెసీయులకు 5:25). అలాగే పురుషుడు కూడ తన భార్యను ప్రేమించవలసినవాడైయున్నాడని వాక్యము కోరుకొనుచున్నది. క్రీస్తు సంఘమును ప్రేమించిన స్థాయికి, భర్త భార్యను ప్రేమించినప్పుడు ఆయన యొక్క ప్రాథమిక చింతన ఆమెను గూర్చియైయుండును.

అలాగే, పిల్లలపై తమ తల్లిదండ్రులు అధికారమును ప్రయోగించరాదు. అన్యాయముగాకాని లేదా దురుసుగా కాని ప్రయోగించరాదు. "తండ్రులారా మీ పిల్లలకు కోపము రేపక" (ఎఫెసీయులకు 6:4) అని బైబిల్ తల్లిదండ్రులకు బోధించుచున్నది. "తండ్రులారా మీ పిల్లలు మనస్సు క్రుంగకుండునట్లు వారికి కోపము పుట్టింపకుడి" (కొలొస్సయులకు 3:21) అని తలిదండ్రులకు చెప్పబడినది.

గృహములో అధికారమనేది వాస్తవమైనది: భర్త గృహానికి యజమాని, భార్య తన భర్తకు లోబడవలసినదైయున్నది. పిల్లలు తమ తల్లిదండ్రులకు విధేయులైయుండాలి. ఏది ఏమైనప్పటికి దేవుడిచ్చిన అధికార బాధ్యతలలోను మరియు ప్రేమతోను సమతూల్యముగా చేయబడింది. ఈ విధముగా అధికారమును కలిగియున్నవారు తమ న్యాయకత్వాన్ని బాధ్యతాయుతముగా, మరియు ప్రేమ పూర్వకముగా వారు నడిపించు ప్రజల యొక్క మంచిని కోరుకొనుచూ ప్రయోగించినప్పుడు అనగా అధికారములో ఉన్నవారు ప్రేమ పూర్వకముగా మరియు బాధ్యతాయుక్తముగా నడిపిస్తూ మరియు మిగిలిన వారు విధేయత పూర్వకముగా అనుసరిస్తుంటే గృహములో సమాధానమనేది ఏలును.

ఒక ప్రదేశము కలిగి ఉండి మరియు ఆ ప్రదేశమును బాగుగా ఎరిగినప్పుడు భద్రతయనేది కలుగుతుంది. గృహములో, ప్రతి ఒక్కరికి చోటు ఉండి మరియు ప్రతి ఒక్కరు ప్రేమించబడుచున్నామనే భావన కలిగియున్నట్టయితే అక్కడ సమాధానము నిలిచియుండును. భార్య యొక్క పాత్ర తన భర్త పాత్రలాంటిది కాదు కాని అది చాలా ప్రాముఖ్యమైనది. ఆమె తనకై స్థానము కలిగియుండును. అక్కడ ఆమె ప్రాముఖ్యమైనది మరియు అక్కడ ఆమె ప్రేమింపబడును. అటువంటి ఏర్పాటునుండి భద్రత మరియు సమాధానము రావలసినదై యున్నది. అదే విధముగా, పిల్లలు కూడ గృహములో స్థానాన్ని కలిగియున్నారు. వారి పాత్ర వారి తల్లిదండ్రుల పాత్ర వంటిదికాదు కాని వారు కూడ ప్రాముఖ్యమైనవారే, వారు ప్రేమింపబడుదురు. వారు కూడ ఆదరించబడుదురు. అటువంటి ఏర్పాటులో వారు భద్రతను మరియు సమాధానమును కనుగొనవలసినవారై యున్నారు.

ఇంకా, వారి మధ్య వివాదములు తలెత్తినప్పుడు (సమయమును బట్టి జరుగుచుండేవి) ఈ ఏర్పాటులో సమస్యలను పరిష్కరించుకొనుటకు ఒక ఏర్పాటు కలదు. ఉదాహరణకు, భార్య మరియు భర్త విభేదిస్తే భర్త గృహానికి యజమాని కాబట్టి ఆయన తనకు నచ్చింది

తనంతట తాను యాదృచ్ఛికముగా చేయగలడా? చేయడు ఎందుకనగా ఆయన తన భార్యను ప్రేమించుచున్నాడు కాబట్టి తనంతట తాను ఏది చేయడు. అతను ఆమెను ప్రేమిస్తున్నాడు కాబట్టి తనంతట తాను దూరముగా వెళ్లాలి అనుకొంటాడా? కాదు ఆమెకూడ అతనిని ప్రేమిస్తూ ఆమె ఆయనకు విధేయురాలైయుండాలనుకొంటుంది. కుటుంబములోని ప్రతివారు తమకు తాము ఇతరులకు ఒక సేవకులుగా ఉంటారు. ఈ ప్రేమను బట్టి ప్రతి ఒక్కరు ఒకరితో ఒకరు కలిసి వెళ్లాలనుకుంటారు. చివరిలో కుటుంబ శ్రేయస్సుకొరకై భర్త తన భార్యను పరిపాలించాలి. ఆయన మాత్రమే చేయగలడు. చివరికి ఈ సంఘటనలో స్త్రీ తన యొక్క భావాలను న్యాయముగా వినబడ్డాయని మరియు ఆమె పరిగణలోనికి తీసుకొనబడిందని తెలుసుకుంటుంది. అయినప్పటికి అలా తెలుసుకొనుటలో ఎవరో ఒకరు గృహములో అందరికి పైగా అధికారములో ఉంచబడి చివరిగా నిర్ణయాలు చేసే బాధ్యతను కలిగివుండాలి.

దేవుడు గృహములోని వారి మధ్య సమాధానమును పుట్టించును. ఆయన ప్రజలమధ్య ఉన్న గోడలను పగుల గొట్టి వారిని సమాధాన పరచువారుగా చేస్తూ, గృహానికి నిర్మాణ క్రమమును అనుగ్రహిస్తున్నాడు. ఆయన సంకల్పమును అనుసరించినట్టయితే, సమాధానము మరియు భద్రత అనే ప్రతి ఫలితమును పొందగలము.

## ముగింపు

యుద్ధాలు పోరాటాలచే మూలుగుచున్న లోకములో దేవుడు సమాధానాన్ని అందించుచున్నాడు. ఆయనతో సమాధానము, వ్యక్తిలో సమాధానము, వ్యక్తికి వ్యక్తికి మధ్య సమాధానము మరియు అలాగే గృహములోని వ్యక్తుల మధ్య కూడ సమాధానమును అనుగ్రహించును.

అయినప్పటికి, మన యొక్క సహకారము లేకుండా దేవుడు మనకు ఆ సమాధానమును ఇచ్చుటలేదు. మనము ఆయన మార్గములను అనుసరించినప్పుడు ఆయన మనకు సమాధానమును ఇచ్చును. అయితే మన విధేయతకు ముందు లేదా విధేయతయనేది లేకుండా అది జరుగదు.

అదే రక్షింపబడుటకు మూలము. దేవుడు మనము సమాధానముగా ఉండాలని కోరుకొనుచున్నాడు, కాని మనమాయన తట్టు తిరిగి ఆయనకు విధేయులమై యుండునంత వరకు ఆయనతో సమాధానముగా ఉండలేము.

---

సూచనలు

[1]1 కొరింథీయులకు 1:3; 2 కొరింథీయులకు 1:2; గలతీయులకు 1:3; ఎఫెసీయులకు 1:2; ఫిలిప్పీయులకు 1:2; కొలొస్సయులకు 1:2; 1 థెస్సలొనీయులకు 1:1; 2 థెస్సలొనీకయులకు 1:2; 1 తిమోతి 1:2; 2 తిమోతి 1:2; తీతుకు 1:4; ఫిలేమోను 3 కూడ చూడు. [2]స్త్రీ మరియు పురుషులను సూచిస్తూ ఇక్కడ "మనుష్యుడు" అని వ్రాయబడినప్పటికి, సందర్భాన్ని బట్టి కొన్ని చోట్ల ప్రత్యామ్నాయ శీర్షికలు అనగా "వ్యక్తికి దేవునికి మధ్య సమాధానము," "వ్యక్తిలో సమాధానము" మరియు "ప్రజల మధ్య సమాధానము" అనునవి ఉపయోగించవచ్చు. [3]ఒకవేళ దేవుని యొక్క చట్టమును అతిక్రమించులాగున ఏదియైన చేయమని ప్రభుత్వము ఆదేశిస్తే క్రైస్తవులు ఆ ప్రభుత్వానికి లోబడవలసిన అవసరం లేదు దాని తిరస్కరించవచ్చు. "మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెనుకదా" (అపొస్తులుల కార్యములు 5:29).